CS (MAIN) EXAM:2018

EGT-C-TLG

# తెలుగు / TELUGU

## (తప్పనిసరి) / (Compulsory)

| | |
|---|---|
| నిర్ణీత సమయం : **మూడు** గంటలు | గరిష్ఠ మార్కులు : **300** |
| *Time Allowed : **Three Hours*** | *Maximum Marks : **300*** |

### ప్రశ్నపత్ర విశేష సూచనలు

***ముందుగా ఈ క్రింది సూచనలన్నింటిని జాగ్రత్తగా చదివి, సమాధానాలను రాయండి :***

తప్పక అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయాలి.

ఒక్కొక్క ప్రశ్నకు / విభాగానికి మార్కులు ఆ ప్రక్కనే నిర్దేశింపబడి ఉంటాయి.

శీర్షికలో ప్రత్యేకంగా సూచింపబడిన స్థలాలలో తప్ప – అన్ని ప్రశ్నలకు సమాధానాలు **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నల వద్ద నిర్దేశించిన పదాల సంఖ్యను పాటింపక ఎక్కువ రాసినా, తక్కువ రాసినా, ఉక్త పరిమితికంటే హెచ్చుతగ్గులున్నా మార్కులను తగ్గించటం జరుగవచ్చును.

ఈ లఘుపుస్తకంలో ఏదైనా ప్రశ్నకు, విభాగానికి సమాధానం రాయనప్పుడు ఖాళీ స్థలాన్ని విడిచిపెట్టక, ఆ చోట స్పష్టంగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*All questions are to be attempted.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)** unless otherwise directed in the question.*

*Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.*

*Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

Q1. **ఈ క్రింది అంశాలలో ఒకదానిని గురించి సుమారు ఆరువందల (600) పదాలలో వ్యాసరచన చేయండి :** *100*

(a) ప్రజాసామ్యములో న్యాయవ్యవస్థ యొక్క పాత్ర

(b) వాతావరణం మరియు ఆత్మవిశ్వాసం

(c) ప్రపంచీకరణంలో భాష యొక్క పాత్ర

(d) భారతీయ ఆర్థిక వ్యవస్థ మరియు అది ఎదుర్కొనే సవాళ్ళు

Q2. **ఈ క్రింది గద్య భాగాన్ని శ్రద్ధగా చరివిచివర ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలను వ్రాయండి :** *12×5=60*

గాంధీజీ సిద్ధాంతం ప్రపంచ మంతటిని ఆకర్షించింది అత్యంత శక్తి వంతమైన శక్తుల కంటే కూడా ఆయన సంకల్ప శక్తి ఆయుధంలాగ పని చేస్తాయి. ఆయన అహింసా ఆయుధం కుడా శక్తివంతమైన తుపాకీల బలాన్ని కుడా అణిచిచేసింది. ఆయన అహింసావాదంలోటే తప్ప హింసావాదంలో భారత దేశానికి బ్రిటీషవారి నుండి విముక్తి చేసే వాడుకాదు. హింసాత్మకమైన బలాన్ని ఉపయోగించిన నాళ్ళు ఎదీ సాద్యంకాదని అహింసామూలంగానే సాధించవచ్చునని భావించారు. ప్రప్రథమంగా చెప్పిన విషయమే అహింసా అనే ఆయుధమే అన్నింటిని సాధించగలదని వ్యక్తమైంది. అహింసావాదం ఒక కార్యసాఫల్యానికి శక్తి సామర్థ్యాలు కలిగిన ఆయుధం అంటేమనం ఏవిధమైన ఆయుధ సంపత్తిని ఉపయోగించం కాబట్టి కాని రెండవ విషయాన్ని గమనించినప్పుడు అహింసావాదం అన్నది మనవుని అభివృద్ధి పథంలోనడిపించే ఒక సరైన చక్కనిమార్గం.

మనస్సును కల్మషరహితంగా రూపొందిస్తుంది. ఈ హింసావాదం భారత దేశం బ్రిటీషువాళ్ళకి ఎదురు నిల్చి పోరాడుతున్నప్పుడు గాంధీజీ నాయకత్వంలో అనేకులు అహింసావాదాన్ని అనుసరించారు. వెంటనే అనుసరించడానికి గల కారణం బ్రిటీషువారిని ఎదుర్కొనడానికి కావలసిన ఆయుధసంపత్తిలేకపోవడమే కాని గాంధీ ఈ అభిప్రాయాన్ని అంగికరించలేదు. ఎందు కంటే గాంధీజి

ఆయుధాల ద్వారా అహింసాతత్వం ద్వారా స్వాతంత్ర్యాన్ని పొందవలెనని భావించలేదు. భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని పొందడం గొప్ప విషయమే కాని మానవ మనస్తత్వాలో మన ఆశయాన్ని నెరవేర్చుకోవడం అంతక్లిష్టంగా భావించలేదు. మనిషి మానవుని విలువల మూలంగా ఆయుధ సంపత్తి ద్వారా విజయాన్ని సాధించడం సాధ్య మనికొందరిభావన గాంధీజి ప్రధానమైన ఆశయం దేశ ప్రజల కష్టాలను రూపుమాపడమేకాకుండా మానవులను జంతు ప్రాయంగా చూడడాన్ని ప్రతిరేకించారు. ద్వేషం, కోపం, మనోభావలు మొదలైన వన్ని జంతుజాలాలో మాత్రమే ఉంటాయి. విరోధి ఆయుధాల ద్వారానే ప్రతిఘటించడానికి ప్రయత్నంచేస్తాడు కాని నూనవుడు జంతవుకు సంబంధించిన వాడుకాదు ప్రత్యేక లక్షణాలు గలవాడుకాబట్టి మానవుడు తన వేగాన్ని తన ఆధినంలో పెట్టుకోవాలి అంతేగాక లభించిన అన్ని వనరులను వినియోగంచుకోవాలి.

కాని ఈ సమస్యలను పరిష్కరించడానికి జంతువులకు సాధ్యం కాదు. ఇక్కడ ఒక ప్రశ్న ఉత్పన్నమవుతుంది గాంధీజి ఎందుకు ఇలాంటి నిర్ణయాలను తీసుకున్నాడు అంతేగాక అహింసావాదాన్ని ఒక్క భారత దేశంలోనే ఎందుకు ప్రవేశ పెట్టి పరీక్షించాడు ఎందుకు వేరే దేశాలు పాటించలేదు. చాలామంది ఈ ప్రశ్నను దాటవేస్తుంటారు ఏదో అనుకోకుండా జరిగిన విషయంగా భావిస్తారు. కాని ఇది అనుకోకుండా జరిగింది కాదు. ఈ అహింసావాదం సహాయ నిరాకరణం అనేవి "థోరేట" అనే అమెరికాలోని ఒక జ్ఞాని మరియు రష్యాలోని ఒక జ్ఞాని, సాహితీవేత్త అయ్యి టాల్‌స్టాయ్ ముందే ఇ అభిప్రాయాలను వ్యక్తంచేసారు. భారత దేశంలో కూడా గాంధీజి కి ముందే అరబిందో కూడా సహాయ నిరాకారణ అభిప్రాయాన్ని పౌర సంబంధాల నిరాకరణను దేశంలో ప్రవేశ పెట్టారు. అయితే ఇంకా భారత దేశంలోనే ఎందుకు ప్రవేశ పెట్టార నేది ముఖ్యమైన ప్రశ్నగానే ఉన్నది ?

దీనికి సమాధానం స్పష్టం అదే మిటంటే శారీరక శక్తి కంటే మానసిక శక్తియే బలమైనది కాబట్టితే ఈ విషయం ఇతర దేశాల వారి కంటే బారతీయలకే బాగా

తెలుసు ఎప్పుడైె థోరియే టాల్‌స్టాయ్ ఎమెర్సన్ లేక రోమియన్ రోల్లాండ్ వాళ్ళుల్లో ఈ భావం ఉత్పన్నమైందో అప్పుడు భారత తత్వశాస్త్రం ఆ సిద్ధాంతాలకు మూలంగా వున్నది. సహాయ నిరాకరణోధ్యమము అనేది భారత దేశంలో మాత్రమే ఉన్నది. ఈ విధానం ఏర్పడడానికి భారత దేశ తత్త్వశాస్త్రమేకారణ మా లేక అనుకోకుండా భారత తత్త్వశాస్త్రం పరిచయం కావటమా ? ఈ రెండు విధానాలు థోరియేకు టాల్‌స్టాయికు తెలుసు కాని అరవిందో విషయంలో ఆయన భారతీయుడు కావడమే.

(a) ప్రపంచమంతా గాంధీజి సిద్ధాంతాలకు ఎందుకు ఆకర్షింపబడింది ? *12*

(b) స్వాతంత్ర్యాన్ని పొందడానికి గాంధీజి అహింసావాదాన్ని ఎందుకు ముఖ్యమైన సాధనముగా ఎన్నుకొన్నాడు ? *12*

(c) రచయిత దృష్టిలో మనుష్యులకు జంతువులకు ఉన్న భేదం ఏమిటి ? *12*

(d) భారత దేశంలో అహింసావాదమనే సిద్ధాంతన్ని ఎందుకు ప్రారంభమయింది ? *12*

(e) ప్రజావ్యతిరేకత అనే భావాన్ని ఎవరు అనుసరించారు ? *12*

**Q3. ఈ క్రింది ఖండికనుచదివి మీసొంతమాటలలో మూడవ వంతుకు సంక్షేపించి రాయండి. దానికి శీర్షికను ఇవ్వనవసరంలేదు :** ***60***

జ్ఞానానికి సంబంధించిన చరిత్రకు కాలానికి సంబంధించిన నిబంధనలు చట్టాలు మన పూర్వుల కంటే ఆధునికులకే బాగా తెలుసు వాస్తవంగా ఆ వ్యక్తి చారిత్రక వ్యక్తిగా చెప్పవచ్చు. ఒక విధాంగా ఆలోచిస్తే చరిత్ర విషయంలో అది ఆధునికత్వానికి పర్యాయపదం మధ్యయుంలో కీలక స్థానంకలిగిన మతం క్రమంగా చరిత్ర స్థానం చేసుకోబడింది. ప్రకృతి ఒడిలో మాత్రమే మానవుడు నివసించలేడు. అతడు చారిత్రకంగా మాత్రమే నివసించగలడు ఈ విషయంలో ప్రతి సంఘటన పూర్వం జరిగిన సంఘటనలకు భిన్నంగానే వుంటాయి. ఈ రోజు జరుగుతున్న విషయాలు అంతకు ముందెప్పడు జరుగలేదు. మానవుని జ్ఞాన క్రమాభివృద్ధి విషయం ఎవరికి తెలియదు ప్రాచీన గ్రకులకు కూడా ఇది వింతైనదే భారత దేశ మునులకు కూడా ఇది వింతైనదే. రేఖా మాత్రంగా వున్న నాగరికతలేని

కాలాన్ని వారు చూసినప్పుడు అది చక్రభ్రమణ విధంగా కన్పించింది అంతకు పూర్వం సంప్రదాయం మానవునిలోని ఒక విభాగంగా ఉండేది అది జీవిత విధానాన్ని క్రమబద్ధీకరించింది. ప్రస్తుతం చరిత్ర మానవుని భవిష్యత్తును నిర్ధారిస్తుంది. అంతేగాక పూర్వ సంస్కృతికోసం చరిత్రలోకి పోయి చూడాలి.

ఇక్కడ ఒక నిజంవుంది ప్రస్తుతంగల చారిత్రక ప్రభావం పూర్వం లేదు అంతేగాక కాలంమీద చరిత్రమీద మనిషికి విరక్తి కల్గిందన్నది సత్యం 19 వ శతాబ్దంలో చారిత్రక విషయాలు సార్వభౌమాధికారంపై మనిషి యొక్క స్వాతంత్ర్యం ఆధారపడ్డాయి. ఆకారణంగా స్వాతంత్ర్యం, శ్రేయస్సు కారణంగా మన కాలంలోనే మారిపోయాయి. విధి విధానాలు క్రమనియమావళి మరియు సూత్రాలు ఇంకా నిలచివున్న ప్రకృతిని కనుగొనడానికి పనికివస్తాయి. కాని వివిధ వేధింపులు వ్యతిరేక భావనల ప్రభావం వీటి మీద పడుతుంది. ఇవి 20 వ శతాబ్దంలో అత్యధికంగా ప్రభావితం చేస్తాయి ఇవి భవిష్యత్‌మీద ప్రభావితాలు కాకూడదు ఏ విధమైన శాస్త్రీయ తార్కిక మానవుని పరిరక్షణను కోల్పోవజేసి అతనిని భయ భ్రాంతులకు గురిచేసే భౌతిక సిద్ధాంతం ఏర్పడింది అంతేగాక భవిష్యత్‌ను తెలుసుకొనే అవకశాన్ని కోల్పోయారు.

మానవులైన మనకు భవిష్యతనుగురించి ఏమితెలియదు చారిత్రక స్పృహ కారణంగా ఆధునిక మానవుడు భవిష్యత్ యొక్క సంకల్పిత అవకాశాలను తెలుసుకోగలిగాడు దీని ఆధారంగా తీసుకొని భవిష్యత్ వర్ణ పటాన్ని ప్రయోగశాలను రూప కల్పన చేయవచ్చు. అయితే ఈ భవిష్యత్తు ఆధునిక కాలంలోని భయంకర విషమ విషయాలకు ఏ విధమైన సంబంధము కలిగివుండదు. భయాందోళనలనుండి పరిరక్షించుకోవడం కోసము చారిత్రక భవిష్యత్తును రూపకల్పన చేసుకున్నారు దీని మూలంగ విభేదాలు లేని మానవ సంఘాన్ని కలిగిన ఒక స్వప్నమా లేక బలం కల్గిన భౌతిక ప్రపంచమా మనం నిజమైన కాలంలో నివసించటం లేదు కాని ఆలోచనా కాలంలో మరియు భవిష్యత్తులో నూతనత్వాన్ని పొందటం అనేవి దీనికి వర్తిస్తాయి. మనిషి యొక్క మరణాన్ని నిషేధించడం జరిగింది. ఎందు కంటే చావుమీద భయం లేకపోవడం అనే భవిష్యత్తును మనిషి ఆశ్రయం తీసుకున్నాడు కాబట్టి.

దీనిని ఆధునిక కాలంలో విపరీత స్థితిగా భావించవచ్చు. ఒకవైపు ప్రస్తుత మానవుడు చారిత్రక స్పృహలో. మునిగిపోయాడు. మరోవైపు పరిక్షించి చూస్తే మానవుని జీవిత చారిత్రక స్రవంతి అడుగంటి పోయింది అంతేగాక గతించిన కాలం ఆలోచనలో భవిష్యత్తుల మధ్య పట్టుబడ్డది మునిగిపోతున్న మనిషి వీళ్ళతోటి ఏ విధమైన సంబంధాన్ని పెట్టుకోలేదు. అదే విధంగా చారిత్రకంగా బద్ధుడైన మనిషి కాలం యొక్క లక్షణాన్ని పూర్తిగా తెలుసుకొనలేడు. అతడు చారిత్రక ప్రభవితుడుకావచ్చు కాని అతను జీవితానికి మరణానికి మధ్య ఒక సాక్షిగా వుండడంలో విఫలుడౌతాడు. ఈ ప్రపంచంలో చరిత్రలో ఏ అర్థం మనిషి సాక్షిగా నిలబడలేకపోతాడు. ఈ కారణం మూలంగా ఆధునిక మానవుడు చారిత్ర మూఢత్వంగా మారింది. ఆధునికాన్ని విడిపించుకోవడానికి ప్రయత్నం చేస్తాడేకాని భవిష్యత్తు అర్థాన్ని రూపొందించుకోవడనికి పూనుకొనలేదు.

ఆధునికాన్ని పోగొట్టుకోవడం సాధ్యమేనా ? మానవునికి మరణాన్ని గురించి తెలుసుకున్నప్పటికి ఆధునిక కాలం అతనికి కేంద్రంకాదు. మరోవైపు ఆలోచించినట్లు అయితే అతను చరిత్రలో నిలిచేవుంటాడు. అతని భవిష్యత్తు అతని భూతకాలంమీదనే ఆధారపడివున్నప్పటికి అది అతని పూర్తి భవిష్యత్తును వెలుగులోకి తెస్తుంది. మరోవైపు అదే మరో మనిషి విధి విధానాలతో అనుబంధమై ఉంటుంది. (403 పదాలు)

**Q4. ఈ క్రింది తెలుగువచనాన్ని ఆంగ్లంలోనికి అనువదించండి :** ***20***

ఆధునిక యుగం సమాచారం మరియు సాంకేతిక యుగం శాస్త్ర విజ్ఞానాన్ని సమాచారం మరియు సాంకేతికంగా ప్రధాన శృజనాత్మక ఆవిష్కారాలుగా ఎర్పడ్డాయి. ఇవి ఆధునిక నూనవున్ని సుసంపన్న విధివిధానాలను కనుగొన్నది. ఈ శాస్త్రీయ పరికరాల ఆధారంగా ప్రపంచంలో ఎక్కడ కూర్చున మనం సమాచారాన్ని వెను వెంటనే పొందకల్గుతున్నము. ఈ విధానాలు భిన్న దేశాల మధ్య దూరాన్ని

తగ్గించాయి. అంటే మొత్తం ప్రపంచం మన అరచేతిలోకి వచ్చిందన్న మాట. మరోవిధంగా చూసినప్పుడు ప్రపంచీకరణ నేపథ్యం ప్రపంచ సోదర తత్వం విజ్ఞాన శాస్త్ర వినియోగ కాలంలో పరిఢవిల్లుతున్నది ఉత్తర ప్రత్యుత్తరాలను చేరవేయడం కోసం సముచిత విధానం లేనప్పటి జనాలను గుర్తుకు తెచ్చుకుంటే ఆకాలంలో వార్తాహారుల ద్వారా విషయాలను గ్రహించేవారు. ఈ విధానం ఎంతో కాలాన్ని హరించి వేసేది ఆ కాలంలో ఎంత కష్టాలపాలైనారో ఈ నాడు తెలుసుకోవడం కష్టమైనపని కాలం మారింది నూతన విధానాలు వెలుగులోకి వచ్చినాయి.

తపాల కార్యాలయాలు తంతి కార్యాలయాలు టెలిఫోను, మొదలైన పద్ధతులు వికసించాయి. పూర్వం వార్తలు ఉత్తరాల ద్వారానే పంపేవారు జీవితం వేగాన్ని పుంజుకుంది ఆకాశవాణి దూరదర్శనలు కూడ ఈ నూతన విధానంవైపు చేరాయి కంప్యూటర్లు వచ్చి సమాచార విషయంలో సాంకేతిక విషయాలలో కొత్త విప్లవాన్ని తీసుకొచ్చాయి అతి వేగంగా సమాచారాన్ని చేరవేయడాన్ని అన్ని కంప్యూటర్ల అంతర్జాలాన్ని వెలుగులోకి తెచ్చుకున్నప్పుడు సమాచార చేరవేతవేగాన్ని చేరుకుంది. సమాచార విషయాలలో అనేక నూతనమైనమార్పులు వెలుగులోకి వస్తున్నాయి. అత్యాధునిక విషయం ఉపయోగ కరంగా మనచెంతనేవుంది. ప్రస్తుతం ఎక్కడైన ప్రతిచోట తేలికగా వారి వస్తువులకు సంబంధినచిన ప్రకటనలను ప్రపంచ వ్యాప్తంగా ప్రకటించుకోవచ్చు. అతడు సంప్రదాయ ఆయుధాలను ఉపయోగించుకోకుండనే పోరాడవచ్చు కంప్యూటర్లు మరియు అంతర్జాల సదుపాయాలు సాధారణంగా అందరి ఇండ్లలోను కార్యాలయాలలోను వున్నాయి. వీటి ద్వారా విమానాల, రైళ్ళు, బస్సుల, సినిమాల టికెట్లను తేలికగా పొందవచ్చు. టికెట్ల స్థితి సమాచారాన్ని ముందుగానే తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది. రహదార్ల మీది రద్దిని, రహదార్ల స్థితి సమాచారాన్ని తెలుసుకోవచ్చు. అంతర్జాలం హస్తవాణులు (మొబైల్ ఫోన్స్) ఇంట్లో కుర్చోని దేనినైన పొందడానికి ఉపయోగించవచ్చు. సమాచార చేరవేతలో ఒక విషయాన్ని తెలుసుకోవడంలో అతి తక్కువ ధరలో ఉంటుందనడంనిజం.

**Q5. ఈ క్రింది ఖండికను ఇంగ్లీసు నుండి తెలుగులో అనువదించండి :** *20*

Democracy stands much superior to any other form of government in promoting dignity and freedom of the individual. Every individual wants to receive respect from fellow beings. Often conflicts arise among individuals because some feel that they are not treated with due respect. The passion for respect and freedom are the basis of democracy. Democracies throughout the world have recognised this, at least in principle. This has been achieved in various degrees in various democracies. For societies which have been built for long on the basis of subordination and domination, it is not a simple matter to recognise that all individuals are equal.

Take the case of dignity of women. Most societies across the world were historically male dominated societies. Long struggles by women have created some sensitivity today that respect to and equal treatment of women are necessary ingredients of a democratic society. That does not mean that women are actually always treated with respect. But once the principle is recognised, it becomes easier for women to wage a struggle against what is now unacceptable legally and morally.

**Q6. (a) ఈ క్రింది వాటిని మీసొంత వాక్యాలలో ప్రయోగించండి :** *2×5=10*

(i) బురదలోపాతినగుంజ *2*

(ii) పొట్టవెన్నుకంటకపోవు *2*

(iii) ఇంటిల్లపాది *2*

(iv) కుదుటపడు *2*

(v) పుంఖాను పుంఖాలు *2*

**(b) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి :** *2×5=10*

(i) దోషాలు *2*

(ii) ఖరము *2*

(iii) కూడు *2*

(iv) అంబలి *2*

(v) శరము *2*

(c) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థ పదాలను వ్రాయండి : *2×5=10*

(i) అమృతం *2*

(ii) బ్రతుకు *2*

(iii) శాంతం *2*

(iv) నమస్కారం *2*

(v) వెలుగు *2*

(d) ఈ క్రింది పదాలలోని తప్పలనుసరిచేయండి : *2×5=10*

(i) నర్మత *2*

(ii) గోంపురము *2*

(iii) దోణుడు *2*

(iv) కుటిలెము *2*

(v) ద్రౌపతి *2*